అలరిస్తున్న నాటకాలు

విశ్వామిత్ర విజయం నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 2 : పట్టణంలోని కేసీఆర్ కళాభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటకాలు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి. నాలుగో రోజు మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయుడు ఆంజనేయ శర్మ, రంగస్థల నటుడు రంగాచార్యులు, సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు. అంతకు ముందు మిర్యాలగూడకు చెందిన సాహితీవేత్త, దాసి చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు పొందిన పిట్టంపల్లి సుదర్శన్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విశ్వామిత్ర విజయం, శ్రీకృష్ణ కర్ణార్జునీయం అనే నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం కమిటీ సభ్యులు కళాకారులకు ప్రశంసాపత్రాలతోపాటు నగదు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తిశర్మ, గ్యార సాయిలు, పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, చంద్రశేఖర్ రావు, జానకిరామశర్మ, ఇనాయతుల్లా, శ్రీనివాస్‌శర్మ, రామావతారం, ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

● ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 2 : రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటుతున్న తరుణంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి సూచించారు. మంగళవారం పీఏపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని, వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహజ్యోతి వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి ఆదుకోవాలి

● సింగిల్‌విండో చైర్మన్ నర్సింహ

మర్రిగూడ, ఏప్రిల్ 2 : రాష్ట్రం ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా యాసంగి వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని శివన్నగూడెం సింగిల్ విండో చైర్మన్ బాలం నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కరెంటు, నీళ్లు అందక సాగుచేసిన వరి పంటలో సగం ఎండిపోయిందన్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. బుధవారం శివన్నగూడెం సహకార సంఘం పరిధిలోని ఖుదాభక్షపల్లి, శివన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దళారులను ఆశ్రయించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని

'రుణమాఫీ అమలు చేయాలి'

శాలిగౌరారం : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ మాఫీ చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎంతో మంది రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు తెచ్చుకున్నారని, వాటిని తీర్చాలని బ్యాంకర్లు నోటీసులు పంపిస్తున్నట్లు తెలిపా రు. అలాగే ఈ యాసంగి నుంచే పంటకు ఇస్తానని ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాకతీయ శిల్పాలను కాపాడుకోవాలి

● పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

సప్తమాతృకల శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి

మాల్, ఏప్రిల్ 2 : 800 ఏండ్ల నాటి కాకతీయ శిల్పాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సీఈఓ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామంలో గల వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సప్తమాతృకల శిలాఫలకంపై నలుపు రంగు వేయడాన్ని గమనించిన ఆయన.. నలుపు చరిత్రను చెరిపేస్తుందని ఆవేదం వ్యక్తం చేశారు. సప్తమాతృకల శిలాఫలకంపై రంగులు వేయడం సరికాదని, ప్రాచీనతకు భంగం కలుగుతుందని వెంటనే రంగులను తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ అంగిరేకుల గోపాల్, వైద్యుల ప్రవీణ్‌శర్మ, ఇడుకుళ్ల రామ్మోహన్, జంగయ్య, ఉమాయాదయ్య, శ్యాంసుందర్, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 2 : పట్టణంలో బుధవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు మిర్యాలగూడ సబ్ డివిజన్ ఏడీఈ కోడిరెక్క రవికుమార్, ఏఈ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్-1, టౌన్-2 పరిధిలోని 11కేవీ డాక్టర్స్ కాలనీ ఫీడర్‌లో పరిధిలో చెట్లు కొట్టనున్నందున ఎల్‌సీ తీసుకోనున్నట్లు తెలిపారు. పట్టణంలోని రెడ్డికాలనీ, డాక్టర్స్‌కాలనీ, చర్చి రోడ్డు, ఇస్లాంపురలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్
విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

లోక్‌సభ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

● కలెక్టర్ దాసరి హరిచందన

అధికారుల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 2 : ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సమస్యలు తలెత్తకుండా లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లోక్‌సభ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణకు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పీఓ, ఏపీఓలు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈవీఎంల నిర్వహణ, వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన అనుభవం ఉన్నప్పటికీ మరింత చురుకుగా వ్యవహరించి ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం నాగార్జున డిగ్రీ కళశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించి సీసీ కెమెరాలు, భద్రపై నల్లగొండ ఆర్డీఓకు పలు సూచనలు చేశారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేయబోయే డీఆర్సీని సైతం పరిశీలించారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి మొత్తం 4,740 మంది పీఓ, ఏపీఓలు హాజరు కావాల్సి ఉండగా 4,064 మాత్రమే హాజరయ్యారని, 676 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీఓ రవి, ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్లగొండ తాసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చిట్యాల : వట్టిమర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ షణ్ముకాచారి

చిట్యాల, ఏప్రిల్ 2 : మండలంలోని వట్టిమర్తి, ఉరుమడ్ల, ఎలికట్టె, నెరడ గ్రామాల్లో చిట్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ షణ్ముకాచారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా తాము పండించిన ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా నిబంధనల ప్రకారం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ విజయక్రిష్ణ, ఏఈఓలు మనీష, రమేశ్, వికాస్, చిట్యాల పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : మండలంలోని కాచారం, చామలోనిభావిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో, కొప్పోలు, గుర్రంపోడ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తరి ఉమ, నాయబ్ తాసీల్దార్ ఫరీదుద్దీన్ ప్రారంభించారు. ఏపీఎం యాదయ్య. పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, సీసీలు రాజేశ్వరి, శేఖర్, వీబీకేలు పాల్గొన్నారు.

నిలువ నీడ లేక ప్రయాణికుల అవస్థలు

కట్టంగూర్‌లో జాతీయ రహదారిపై బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

కట్టంగూర్, ఏప్రిల్ 2 : మండల కేంద్రమైన కట్టంగూర్‌లో ప్రయాణికులు నిల్చునేందుకు నిలువ నీడ లేకపోవడంతో నానాఅవస్థలు పడుతున్నారు. జీఎమ్మార్ అధికారులు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అనుకూలమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్లు నిర్మించక జనసంచారం లేని ప్రాంతాల్లో నిర్మించడంతో అవి నిరుపయోగంగా మారాయి. దాంతో ప్రయాణికులు ఎండలోనే రోడ్డుపై నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. దాంతో వృద్ధులు, చిన్నారుల పరిస్థితి దయనీయంగా మారింది. ముఖ్యంగా ఈదులూరు క్రాస్‌రోడ్, నల్లగొండ వైపునకు వెళ్లే కూడళ్లలో ప్రయాణికుల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా జీఎమ్మార్ అధికారులు బస్ షెల్టర్లతోపాటు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి

మర్రిగూడ : సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మర్రిగూడ, ఏప్రిల్ 2 : సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను మంగళవారం బీఆర్ఎస్, గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, సహకార సంఘం చైర్మన్ పందుల యాదయ్య, నాయకులు రాములుగౌడ్, కేశవులు, నాగరాజు, రాజేందర్‌నాయక్, వెంకటేశ్, శేఖర్ పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్‌బాబు, వెంకటేశంగౌడ్, సైదులుగౌడ్, రాంబాబుగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, అంజయ్యగౌడ్, కల్యాణ్‌గౌడ్, నర్సింహగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, శంకర్ గౌడ్, లింగయ్య గౌడ్ పాల్గొన్నారు.

రూ.9.50 లక్షలు పట్టివేత

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పట్టణ కేంద్రంలో మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన సుంకి వెంకటేశ్వర్లు వద్ద రూ.9.50 లక్షల నగదు పట్టుబడినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. ఆ డబ్బులను జిల్లా ట్రెజరీ ఆఫీస్‌కు తరలించినట్లు చెప్పారు.

రూ.6.90 లక్షల మద్యం స్వాధీనం

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో భారీగా మద్యం, సారా, నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 7 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో మార్చి 29 నుంచి ఏప్రిల్ 2 వరకు చేపట్టిన తనిఖీల్లో రూ.6,90,830 విలువైన మద్యం పట్టుబడినట్లు చెప్పారు.

దాడుల్లో 150 లీటర్ల సారా, 3,800 లీటర్ల బెల్లం పానకం, 490 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పటిక, 2,970 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకొని 44 కేసులు నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చాణక్య, సీఐలు పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలోని రాతి కలశం ధ్వంసం

హాలియా, ఏప్రిల్ 2 : మండలంలోని పేరూరు గ్రామంలోని సోమేశ్వరాలయంలో సోమవారం రాత్రి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయం కావడంతో గుప్త నిధులు ఉండవచ్చనే ఉద్దేశంతో గతంలో ఎన్నోసార్లు తవ్వకాలతోపాటు దొంగతనాలు జరిగాయి. తాజాగా సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ కలశాన్ని పక్కనే ఉన్న వాగులోకి తీసుకెళ్లి ధ్వంసం చేశారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన సిబ్బంది కలశం లేదన్న విషయాన్ని గుర్తించి ఆలయ కమిటీకి తెలియజేశారు. కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, ఈఓ వెంకట్‌నారాయణ మంగళవారం హాలియా పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ సతీశ్‌రెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

నేడు భువనగిరిలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

మర్రిగూడ, ఏప్రిల్ 2 : భువనగిరిలోని వలిగొండ బైపాస్ రోడ్డులో గల సాయి కన్వెన్షన్ హాల్‌లో బుధవారం భువనగిరి పార్లమెంట్ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రులు తన్నీరు హరీశ్ రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిజ్ఞాసకు ఎన్‌జీ కాలేజ్ నుంచి ఐదు ప్రాజెక్టులు

రామగిరి, ఏప్రిల్ 2 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జిజ్ఞాస'కు నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల నుంచి ఐదు ప్రాజెక్టులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికై ప్రాజెక్టుల్లో.. 1. కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్‌లో.. 'ఆహార పరిమాణ వినియోగం ఆటోమేషన్-ఆహార వ్యర్థానికి రియల్ టైమ్ సొల్యూషన్' 2. జంతు శాస్త్రంలో.. 'యుక్త వయసులో బాలికల ఆరోగ్యం' 3.భౌతిక శాస్త్రంలో.. 'రెయిన్ గార్డ్ ఆటోమేటెడ్ పుడ్ గ్రెయిన్ ప్రొటెక్షన్ సిస్టమ్' 4. తెలుగులో.. 'నల్లగొండ జిల్లా గ్రామ నామాలు పరిశీలన' 5. చరిత్రలో 'ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గడీల వ్యవస్థ' ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పరిశోధన పర్యవేక్షకులుగా కళాశాల అధ్యాపకులు తండు కృష్ణకౌండిన్య, ఎండీ తౌసీఫ్ ఎంపికైనట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో వీటిని ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

వెంకట్‌రెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

దామరచర్ల, ఏప్రిల్ 2 : మండల కేంద్రానికి చెందిన పడిగపాటి వెంకట్‌రెడ్డి (69) తీవ్ర అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వెంకట్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కోటిరెడ్డి, ఎంపీటీసీ సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

దాసి సుదర్శన్ మృతికి సంతాపం

రామగిరి, ఏప్రిల్ 2 : ప్రముఖ చిత్రకారుడు, రంగస్థల నటుడు, దాసి చలనచిత్ర అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ మృతికి కోమలి కళా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కోమలి కళా సమితి గౌరవాధ్యక్షుడు పోశం రఘుపతి, కార్యదర్శి ఎంఎల్ నరసింహారావు, అధ్యక్షుడు బక్క పిచ్చయ్య ఉన్నారు.

సారా విక్రయిస్తే చర్యలు

త్రిపురారం, ఏప్రిల్ 2 : సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్‌టీఎఫ్ సీఐ శ్రీధర్, ఏఈఎస్ కిషన్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లిలో దాడులు నిర్వహించి ముగ్గురి నుంచి 50 లీటర్ల సారా పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే అప్పలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మంగల్‌తండాలో ఒకరి నుంచి 10 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దాడుల్లో సీఐ జిలానీబేగం, మిర్యాలగూడ ఎస్‌హెచ్ఓ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ సంపత్, లావణ్య, రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పరిశీలన

చిట్యాల, ఏప్రిల్ 2 : ఏపూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని డీడబ్ల్యూఓ సక్కుబాయి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీలో సర్వే ఫారాలను, ఇతర రికార్డులను, విద్యార్థుల ఎదుగుదలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా? లేదా అడిగి తెలుసుకున్నారు. సీడీపీఓ కవిత, జిల్లా కోఆర్డినేటర్ సతీశ్ ఉన్నారు.

మత్తు పదార్థాల నిషేధంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చందనా దీప్తి

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

● ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ఇతర సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేనిదే ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఎవరైనా మోడల్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ చందనాదీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభలు, సమావేశాలు, ఊరేగింపుల కోసం ముందస్తు దరఖాస్తు పెట్టుకోవాలని, నోడల్ అధికారి అనుమతి పొందిన తరువాత నిబంధనల మేరకు ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రచారాలకు ఉపయోగించే వాహనాలు, మైక్‌లకు ముందస్తుగా నోడల్ అధికారి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారం ర్యాలీలో భాగంగా మూడు వాహనాలు మాత్రమే వరుసగా వెళ్లేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితిలో రాత్రి 10 నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రచారాలకు అనుమతి లేదన్నారు. ప్రభుత్వ స్థలాలు, విద్యాలయాలు, ప్రార్థనా మందిరాల్లో సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం..

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు విడుదల చేసిన 'గంజాయి, కల్తీ కల్లు నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడుదాం' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం సమాజానికి చీడ పురుగులాంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 8712671111కి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములునాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేశ్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు వెంకటయ్య, సైదులు, మహాలక్ష్మయ్య, ఏఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నీరు వృథా కాకుండా చూడాలి

● అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

పెద్దదేవులపల్లి రిజర్వాయర్ తూములను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

త్రిపురారం, ఏప్రిల్ 2: నాగార్జునసాగర్ జలాశయం నుంచి పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌ను నింపుతూ పాలేరుకు తాగునీటి అవసరాలకు వెళ్తున్న కృష్ణా వాటర్‌ను వృథా చేయవద్దని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి రిజర్వాయర్, గేట్లను ఆయన పరిశీలించారు. తాగునీటి అవసరాల కోసం పాలేరుకు వెళ్తున్న నీరు ఏ తూము నుంచి కూడా వృథాగా బయటకు పోవద్దని, పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుంచి 8 మీటర్ల నీటి మట్టాన్ని 12 మీటర్ల నీటిమట్టంగా నింపి పాలేరుకు వెళ్లే విధంగా చూసుకోవాలని ఎన్ఎస్‌పీ అధికారులను ఆదేశించారు. వారితో పాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది సహకరించాలని, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేసి రాకపోకల వాహనాలను పరిశీలించిన తరువాతనే పంపాలని ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి తప్పనిసరిగా నీటి వసతి, విద్యుత్, వైద్యంతోపాటు అన్ని సౌకర్యాలు ఉండేలా చూస